# కమలమ్మ కోరిక

## రాధా మహాలక్ష్మి

• ఒకసారి మేము మదనపల్లె నుంచి తిరుపతికి కారులో ప్రయాణమై వస్తున్నాము.

రాత్రి సమయం. చుట్టూ చీకటి. కారులైట్లలో రోడ్డుకిరువైపులా జుట్లు విరియబోసుకొని పెద్ద భూతాల్లా చెట్లు కనిపిస్తున్నాయి. కీచురాళ్ళ ధ్వనితప్ప వేరే శబ్దాలు లేవు. మా చిన్నబ్బాయి



లఘుశంకతో దారిలో కారాపమంటె మా డ్రైవరు ఆపనన్నాడు. ఆపితే ఈ చీకట్లో దొంగలు వచ్చి మనమీద పడవచ్చునన్నాడు. ఆ చీకటి రాత్రి – భయానక పరిసరాలు – దొంగలు – ప్రయాణం ఈ కథ వ్రాయమని ప్రేరేపించాయి.

కారు శరవేగంతో దూసుకుపోతోంది. అందులో అందరూ మెడికల్ విద్యార్థులే ఒక్క రవి తప్ప. రవి ఇంజనీరింగ్ చదువుతున్నాడు. శివమూర్తి, కృష్ణ, భాస్కర్, రాజు, ఇస్మాయిల్, హరిప్రసాద్, రవి వీరంతా చాలా దగ్గర స్నేహితులు. మదనపల్లె శానిటోరియమ్‌లో రాజు పెదనాన్నగార్ని చూసి రాజూ, స్నేహితులూ కృష్ణ కారులో తిరుపతికి బయలుదేరారు. కారు కావడానికి కృష్ణదే అయినా ఇస్మాయిల్ డ్రైవ్ చేస్తూంటాడు. మదనపల్లె ఊరికి ఆరు కిలోమీటర్ల దూరంలో శానిటోరియం ఉంది. శానిటోరియం ఎంతో ప్రశాంతమైన వాతావరణంతో నిండి వుంటుంది. దూరంగా ఎవరో చేయి వూపుతూ రోడ్డుకడ్డంగా ఉన్నట్లు కారు లైట్లలో కన్పించింది. స్పీడు తగ్గించకుండా హారన్ వేస్తూ నడపసాగాడు. ఆ వ్యక్తి తప్పుకోలేదు. సడన్ బ్రేకు వేసి పెద్ద శబ్దంతో కారు ఆపాడు ఇస్మాయిల్. వాళ్ళెవరో కారుక్రిందపడి... ఆ ఘోరాన్ని ఊహించుకోలేక అందరూ కళ్ళు గట్టిగా మూసుకొని చెవులు రిక్కించుకొని ఎలాంటివార్త వినాలోనని భయపడ్తున్నారు. ఇంతలో డోరు దగ్గర ఎవరో 'బాబూ' అని పిలిచినట్లయింది.

"ఏయ్ ఎవరు నువ్వు? కారుకడ్డం పడి ఆపాలా? కారుక్రింద పడ్తే చస్తావన్న భయమే లేదా" ఇస్మాయిల్ అడిగాడు.

"హు నేనెప్పుడో చచ్చిపోయాను. నాకు చావంటే భయంలేదు. నన్ను కాస్త మీ కారెక్కనీయండి. నేను వాయిల్పాడు వరకూ పోవాలి" అందరూ ఆ వ్యక్తి కారు క్రింద పడనందుకు సంతోషించారు.

"బాబూ దయచేసి నన్ను త్వరగా కారెక్కనీయండి. నేను త్వరగా 'వాయిల్పాడు'కి పోవాలి. తలుపు తీయండి బాబూ"

"అసలే జాగా లేదు. ఇరుక్కున్నట్లుగా కూర్చున్నాము" రవి విసుక్కున్నాడు.

"పోనీలేరా పాపం. అసలే చీకటి, ఆడామె, పైగా చేతిలో చంటిపిల్లాడు..."

"అదేం పనికిరాదు. మనతో ఆవిడెందుకురా? ఎవరైనా చూస్తే బావుండదు కూడాను. అయినా ఏవమ్మా నీకెవరూ లేరా? ఈ చీకట్లో ఒంటరిగా బయలుదేరావు?"

అయినా బస్సులో వెళ్ళొచ్చుగా కారాపడమెందుకు?"

"బాబూ త్వరగా ఎక్కించుకోండి. దారిలో దారిదోపిడి దొంగలున్నారు. ఇంకాస్త ఆలస్యమైతే వచ్చి మన కారుమీద పడవచ్చు"

"ఏం ఎట్లా తెలుసు నీకు నువ్వు వాళ్ళ గాంగులో దానివి కావుకదా"

"కానుబాబూ కాను. నాకు ఆ ఎదవల్ని ఎట్లాగైనా ఇయ్యాల పట్టించాలనుంది బాబూ. మీరు ఎట్లాగైనా..."

"ఒరేయ్ రాజూ అంత ఖచ్చితంగా చెపుతోంది ఆమె. దారిదోపిడి దొంగలున్నారని పోనీ వెనక్కి పోదామేంట్రా" అన్నాడు రవి.

"ఓరి పిచ్చి సన్నాసీ. నీకు అన్నింటికీ భయమే..."

"బాబూ తొందరగా ఎక్కించుకోండి నేను నిజం చెబుతున్నాను. ఆడదాన్ని, చీకటి రాత్రి... నాకూ భయమేస్తోంది..."

"ఊ ఎక్కు అయితే" ఇస్మాయిల్ డోర్ తెరవబోయాడు.

"ముందుసీటులోకాదు. వెనుక కూర్చో" శివమూర్తి వెనుక డోర్ తెరవబోయాడు.

రవి ఆమె ప్రక్కన కూర్చోవడం ఇష్టంలేక ప్రసన్నాంజనేయం ప్రభాదివ్యకాయం మంత్రం చదువుతూ డోరు పూర్తిగా తెరుచుకొని ముందుకొచ్చిపడ్డాడు.

"ఇందాక అంత ఆత్రం చూపావుకదా! ఇప్పుడు వెనుకాడుతున్నావేం ఎక్కు కారు" రాజు అన్నాడు.

"మరేం లేదు. ఆయనేదో గొణుక్కుంటున్నారనీ..."

"గొణుక్కోలేదు. ఈ చీకటిలో భయం వెయ్యకుండా ఆంజనేయ మంత్రం జపిస్తున్నాడు"

"ఆ... అదే. అలాంటివేమీ కూడా వద్దు. నేనుట్టినే ఉలికిపడతాను" ఆమె కారు ఎక్కి రాజు ప్రక్కన కూర్చొంది. వీలైనంత రాజుకు తగలకుండా ఒదిగి మూలకి కూర్చున్నట్లు కూర్చుంది. తలుపు మూయలేదు. రాజే ఆమెకు తగలకుండా వంగి తలుపు గట్టిగా వేసి ఇస్మాయిల్ "పద" అన్నాడు.

కారు స్పీడు పుంజుకుంటోంది. కారులో ఎవ్వరూ మాట్లాడుకోవడం లేదు. కారు ముందున్న లైట్ల కాంతి తప్ప వేరే కాంతి లేదు. రోడ్డు కిరువైపులా వున్న మహా వృక్షాలు పెద్దపెద్ద జుట్టు విరగబోసుకొన్న దెయ్యాల్లా ఉన్నాయి.

ఉన్నట్లుండి ఆమె అన్నది. "ఈ దారి మహా భయంకరమైనది"

"అవును కన్పిస్తూనే వుంది"

"దారిదోపిడీ దొంగలెక్కువ"

"మనకేం భయంలేదు. కారెక్కడా ఆపకుండా స్పీడుగా పోతాం. మరేం ఫరవాలేదు"

"ఇదివరకొకసారి ఒక బస్సునాపి దొంగలు బస్సులోవాళ్ళందర్నీ దించేసారు."

"ఊ అప్పుడేం జరిగింది?" భాస్కర్ అడిగాడు.

"అందులో కొందరు వాళ్ళ సామాను ఇయ్యకుండా తిరగబడ్డారు"

"మంచిపనిచేశారు. ఇలాంటి సంఘవిద్రోహుల్ని అలాగే పనిష్ చేయాలి"

"కాదుబాబూ కాదు. ఆ దొంగల చేతుల్లో కత్తులూ, ఆయుధాలూ ఉన్నాయి మన బస్సులోవాళ్ళదగ్గర అలాంటివేమీ లేవు"

"అయ్యోపాపం"

పైగా వాళ్ళు బలవంతులు. ఒక్క నిమిషంలో చేతికొచ్చిన దెబ్బలు అందర్నీ కొట్టి ఎవరికి దొరికినవి వాళ్ళు చేజిక్కించుకుని పోయారు"

"అందుకేరా. నేను రాత్రి ప్రయాణాలు వద్దన్నది" అన్నాడు రవి అప్పుడే నీరుకారిపోతూ.

"ఏడిశావులేరా, ఆ మాత్రానికే భయపడిపోతే ఎట్లా? చెప్పమ్మాయ్ ఆ తర్వాత?"

"ఆ తర్వాతేముందిబాబూ శానామంది చచ్చిపోనారు" ఆమె ఏడుపు మొదలుపెట్టింది. ఏడుస్తూనే అంది "నా భర్త నా కొడుకు శానామంది ఆడామగా చచ్చిపోనారు"


అరరే మరి నువ్వు మాత్రం బతికే వున్నావన్నమాట"

"ఆ వున్నాను. ఆ దొంగ ఎదవల మీద కచ్చ తీర్చుకోవాలనీ..."

"ఎట్లా తీర్చుకుంటావు?"

"ఇయ్యాల ఆల్లపని అయిపోతుంది బాబూ. మీరున్నారా! మీరు ఆళ్ళని సావసితకమాదాల"

"మేమా! మేమెందుకూ... ఎప్పుడో ఏదో




జరిగిందనీ... ఇవ్వాళ మేము తీరి కూర్చుని... వద్దు... వద్దు... ఇస్మాయిల్ నువ్వు కారెక్కడా ఆపకుండా పోనీయ్... అలా ఆ స్పీడులోనే పోనీయ్..." రవి అన్నాడు ఆవేశంగా.

శివమూర్తి రవిభుజం తట్టాడు. మరేం ఫరవాలేదన్నట్లు. అల్లాపేరు తలుస్తూ ఇస్మాయిల్ డ్రైవ్ చేస్తున్నాడు.

"ఒరేయ్ ఇక్కడ దెయ్యాలు కూడా వుంటాయ్రా. ఆ చెట్లు చూడు ఎంత భయంకరంగా వున్నాయో!" భాస్కర్ అన్నాడు. ఇవే చెట్లు పట్టపగలు మనకెంత నీడనిచ్చి అత్యంత రమణీయంగా ఆకర్షణీయంగా కన్పిస్తాయి. కాని రాత్రిళ్ళు అందునా చీకటి రాత్రిళ్ళు ఎంత భయంకరంగా వుంటాయో చెప్పక్కరలేదు.

"ఒరేయ్ మీరు ఎనాటమీ స్టూడెంట్స్ కార్రా. రోజూ మనం ఎన్ని శవాలను చూస్తాము. కోస్తాము? ఎప్పుడైనా భయపడ్డార్రా" అన్నాడు శివమూర్తి.

"అమ్మ బాబోయ్ దూరంగా ఏదో వెలుతురు లాంటిది వస్తోంది కొరివిదెయ్యం కాబోలు" అన్నాడు కృష్ణ.

"దెయ్యమైతే అలా కేకెట్టాలా బాబూ, అవేం జేస్తయ్యి" ఆమె అంది.

"ఏం నీకు లేదా భయం? అక్కడికి నువ్వేదో పెద్ద ధైర్యస్థురాలిలా" అన్నాడు హరిప్రసాదు.

"మనుషులేకదా చచ్చి దయ్యాలవుతారు. ఆటి జోలికి మనం పోకూడదంతే. వాటికీ మనుషులకున్నట్లు కోరికలూ ప్రేమా, ద్వేషమూ అన్నీ ఉంటాయి. అవి బతికున్నప్పుడు ఆ కోరికలు నెరవేరకపోతే చచ్చి సాధిస్తాయి"

ఎదురుగుండా వచ్చే వెలుతురు దగ్గరైంది. పక్కనుంచే వ్రరున దూసుకుపోయింది. అది లారీ, ఏదో సామానుతో వుంది. మళ్ళీ రోడ్డుమీద కారు లైట్ల ప్రసారం తప్పితే వేరే ఏమీ లేదు.

వెలుతురు దగ్గరగా మొఖంమీద పడుతున్నట్లుగా వచ్చేసరికి అందరూ కళ్ళు మూసుకుని, ప్రక్కకి ముఖాలు తిప్పుకున్నారు. ఇస్మాయిల్ మాత్రం లైట్లు ఆర్పి, వేసి వేస్తూ జాగర్తగా డ్రైవ్ చేస్తున్నాడు.

ఆమె కారు డోరులోంచి ఆవతలికి చూస్తున్నట్టుంది. చేతిలో పాప లేదినట్లు లేదు. చలనం లేదు. కారు కొంత దూరం వెళ్ళిందో లేదో ఈ సారి వెనుకనుంచి లైటు పడింది. వెనక ఏదో వస్తున్నట్టుంది.

"సైడివ్వద్దురా. అదేదో బస్సులా ఉంది. పోనీయ్" అన్నాడు రాజా.

ఆ లైట్లు వెనుకనుంచి తమ వీపులవైపు పడుతూనే ఉన్నాయి. ముందు దూరంగా చిన్న చిన్న లాంతర్లు, ఎవరో ముగ్గురు నలుగురు మనుష్యులు కర్రలు పట్టుకొని నిల్చుని వున్నారు. బహుశః వెనుక వచ్చే బస్సుకోసమేమో?

కారు వాళ్ళకు దగ్గరవుతోంది.

కర్రలు చూపి కారు కడ్డం బడ్డారు.

సడన్ బ్రేకుతో ఇస్మాయిల్ కారాపేడు. ఒక్క కుదుపు కుదిపినట్లయి కారాగింది.

కర్రలతో వాళ్ళు ముందుకి వచ్చేరు.

"ఏయ్ మీ దగ్గర ఏమేమున్నాయో తీయండి. వెంటనే మా స్వాధీనం చెయ్యండి"

"ఏమున్నాయ్ ఫ్లాస్కు, టిఫిన్ క్యారియరు..."

"ఆ... అన్నీను. మీ దగ్గరున్న డబ్బుతో సహా..."

వెనుక వస్తున్న లైట్లు దగ్గరయ్యాయి. కృష్ణ వెనక డోరు తెరచి ధైర్యంగా పైకి వచ్చి బస్సుకి అడ్డంగా నిలబడి బస్సుని ఆపాడు. బస్సులోంచి అంతా దిగారు. ఈ లోపున దొంగలు కారు మీద దబా దబా మోది కారును కొంత పాడుచేసారు. కాని బస్సులో వాళ్ళు కారులోవాళ్ళు కలిసి మొత్తానికి ఆ నలుగురినీ చావ చితక్కొట్టి, కాళ్ళూ చేతులూ కట్టి బస్సులోనే ఓమూల కుదేశారు. బందిపోటు దొంగలు దొరికిపోయారు. వాళ్ళని దగ్గర్లో పోలీసు స్టేషనుకు అప్పచెప్పుతామని బస్సులోవాళ్ళంతా మళ్ళీ బస్సెక్కారు.

బస్సు స్టార్టయింది. దానివెనకాలే కారూను. ఈ సారి డ్రైవింగ్ కృష్ణ చేస్తానన్నాడు.

"ఒరేయ్ ఎంత గండం గడిచిందిరా" అన్నాడు రవి.

"నిజమేరా ఇలా జరుగుతుందనుకోలేదు. అంతా ఆ అమ్మాయి చెప్పినట్లే అయింది" భాస్కర్ అన్నాడు.

అందరి ముఖాలూ ఆ అమ్మాయివైపు తిరిగేయి.

ఎప్పుడు వచ్చిందో ఏమో మళ్ళీ ఇందాకటి స్థలంలో వచ్చి కూర్చొంది.

"ఇందాక కార్లో లేవుకదా ఎక్కడికెళ్ళావు?" శివమూర్తి అడిగాడు.

"నాకు దొంగలంటే భయం. దూరంగా పారిపోయి దాక్కున్నాను"

"వాళ్ళందర్నీ చావమోది బస్సెక్కించాం చూశావా? నువ్వప్పుడుండకపోవడమే మంచిదయింది" ఇస్మాయిల్ అన్నాడు.

"చూశాను. అందులో బొర్రమీసాలవాడు నల్లగా వున్నాడు చూశారా? వాడే వాడే నా మొగుణ్ణి చంపాడు"

"వాడికి మంచి శాస్తి అయిందిలే అందరికన్నా వాడికి ఎక్కువ దెబ్బలు పడ్డాయి" అన్నాడు కృష్ణ.

"వీళ్ళందరికీ యావజ్జీవ కారాగార శిక్షవేస్తారు" అన్నాడు భాస్కరం.

"అవును వెయ్యాలి. అట్లాంటోళ్ళని చంపినా పాపంలేదు. కాని చస్తే ప్రాణం సుఖమయిపోతాది. బతికుండే కష్టాలు పడాలి. ఇన్నాళ్ళకి నా కోరిక తీరింది. ఆ యెదవ సచ్చినోళ్ళు ఇక వుండరులే" అన్నదామె.

"నువ్వు మళ్ళీ కారెక్కావు. ఈ సారెక్కడాపాలి" రవి అడిగేడు.

'వాయిల్పాడ'ని ఇదివరకే చెప్పిందికదురా అన్నాడు హరిప్రసాదు. బస్సు ముందు పోతోంది.

కారు వెనక వెళుతోంది.

"ఇంక భయమక్కరలేదు. ఇంక ముందెవరూ రారులెండి" అందామె.

"నీ భర్త పేరేమిటి?" రవి అన్నాడు

"వెంకటయ్యండి"

"మరి నీ పేరు?"

"కమలమ్మ"

"నీ వళ్ళో పిల్లాడు ఎంతకీ లేవడా యేం. నల్లమందేసి పడుకోపెట్టావా?"

"ఆమె ముఖం ప్రక్కకి తిప్పుకొని నవ్వినట్లయింది"

"నవ్వుతున్నావా? ఏడుస్తున్నావా? మాట్లాడవేం?"


"పోనీలేరా ఇదట్రా సంభాషణ! ఏదయినా సినిమాల గురించి మాట్లాడుకుందాంరా" అన్నాడు శివమూర్తి.

"ఏం సినిమా, షోలే చూశావా?"

ఆ అమ్మాయి మాట్లాడలేదు.

ఇంతమంది అబ్బాయిల్లోనూ ఎంత నిర్భయంగా కూర్చుందీ దూరంగా లైట్లు కన్పిస్తున్నాయి బహుశః ఊరేదో దగ్గర పడుతున్నట్లుంది.

"ఒరేయ్ కష్ణా ఊళ్ళో బస్టాండు దగ్గర కారాపరా. అందరం కాస్త టీ తాగి ఫ్లాస్కునిండా నింపుకొని మళ్ళీ బయలుదేరదాం" అన్నాడు శివమూర్తి.




డైరీ

"డైరీ రాయడం చాలా మంచి అలవాటోయ్!" అన్నాడు భాస్కర్ మూర్తితో.

"అవును! ఎవరూ చూడకుండా ఉన్నంతవరకే!" ఠక్కున అన్నాడు మూర్తి.

—నగేష్ (విజయనగరం)




"బస్సెప్పుడో ముందే వెళ్ళిపోయినట్లుంది. అరె మనం బాగా వెనుకబడిపోయాం" అన్నాడు రవి.

"నన్ను కాదని డ్రైవ్ చేస్తే ఏమవుతుంది. అయినా కృష్ణ స్టీరింగ్ ముందు కూర్చుంటే మనం తిరపతికి తెల్లారినాక కాదు కదా రేపు సాయంత్రం దాకా కూడా వెళ్ళలేము" అన్నాడు ఇస్మాయిల్.

"ఒరేయ్ ఇస్మాయిల్ నువ్వు తిరుపతి దేవుణ్ణి చూస్తావ్రా?"

"ఏం ఎందుకు చూడను? మా తల్లి బీబీనాంచారిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు గదా! మా తల్లికోసమైనా తప్పక చూస్తాను" అన్నాడు ఇస్మాయిల్.

ఇస్మాయిల్ ఎప్పుడూ నవ్వుతూ హుషారుగా వుంటాడు. గాలికి ఉంగరాల జుట్టు కదులుతూంటే కనురెప్పలు పైకీ కిందికీ చేస్తూ మాట్లాడతాడు. కృష్ణకి ఇస్మాయిల్ అంటే చాలా ఇష్టం.

"రాజా ఫ్లాస్కులోకి కూడా నింపితేరా" అన్నాడు కృష్ణ కారాపి ఫ్లాస్కు రాజాకందిస్తూ. రాజా డోరు తెరుచుకొని ఫ్లాస్కు అందుకొని హోటలువైపు రెండడుగులు వేసి మళ్ళీ వెనక్కి వచ్చేడు.

"ఏంరా ఎన్ని కప్పులు తెమ్మన్నావు? అరె ఆ అమ్మాయి యేదీ? నేనింకా అమ్మాయికి కూడా తేవాలా అని అడగడానికి వచ్చాను"

అంతా ఆమె సీటువైపు చూశారు. సీటు ఖాళీ "అరె అవును కదా! ఎప్పుడు దిగిపోయింది?"

"కారాపగానే దిగిపోయుంటుంది"

"కారిప్పుడే ఆపాముగదరా! కనీసం వెళ్ళి వస్తానండీ అనైనా అనలేదురా" అన్నాడు కృష్ణ.

"ఒరేయ్ కృష్ణా కారు నీదని నీకు వెళ్ళేప్పుడు థేంక్స్ చెప్పి వెళ్ళాలనీ ఆ అమ్మాయికి తెలియదు. పల్లెటూరిది కదూ"

"అయితే మాత్రం. ఇప్పుడే దిగితే ఇక్కడెక్కడో వుంటుంది"

"చుట్టుపక్కల చూద్దామా?"

"మనం అంతా టీ తాగుతూంటే ఆమెకి కూర్చోవడానికి మొహమాటం వేసి వుంటుంది"

"ఒరేయ్ కృష్ణా మనం ఊళ్ళోకి ప్రవేశించే ముందరే ఆ అమ్మాయి ఆ సీటులో వున్నట్లు లేదు. నాకేమిటో అలా




# వంట చేస్తున్న గోపిక

భాగవత కథ జీవుణ్ణి భగవంతునితో కలిపి తన్మయుణ్ణి చేస్తుంది.

భాగవత కథా శ్రవణమే ఒక మహా పుణ్యకార్యం.

కర్మఫలం కాలాంతరాన కలిసి వస్తుంది. భాగవత కథా శ్రవణం అప్పటికప్పుడు ఫలిస్తుంది.

ఈ కథా శ్రవణం వల్ల కలిగే ఫలితాలు రెండు. సాంసారిక విషయాలను విస్మరించడం ఒకటి. భగవంతునితో తన్మయత్వం చెందడం మరొకటి. ఇతర యోగాల ద్వారా సాధనల ద్వారా ఆశించే ఫలితాలు కూడా ఇవే.

భగవత్కథా కీర్తనంలో అనాయాసంగా తన్మయత్వం చెందుతాము. జగత్తును సునాయాసంగా మరచిపోతాము. కర్మజ్ఞానాది సాధనాలన్నీ భగవంతునిలో తన్మయత్వం చెందడం కోసమే.

మనం జగత్తులో నివసిస్తున్నాము. కానీ జగత్తును మన మనస్సులో నివసించనివ్వకూడదు. మనస్సులో సాంసారిక విషయాలు రానివ్వనివానికి ముక్తి సులభం.


ఒక గుర్రపు రౌతు మండు టెండలో ప్రయాణిస్తున్నాడు. గుర్రానికి బాగా దాహమయింది. నీళ్ళు ఎక్కడైనా లభిస్తాయేమోనని గుర్రాన్ని నడిపించుకొంటూ ఆ చుట్టు పక్కల అతడు వెదకసాగాడు. ఒక చోట గిలకబావిలో నీళ్ళు తోడుతున్న రైతు అతనికి కనిపించాడు. గుర్రపు రౌతు అక్కడికి వెళ్ళి "బాబూ! గుర్రానికి చాలా దాహమయింది. కాసిని నీళ్ళిస్తావా?" అని అడిగాడు. అలాగే అన్నాడు రైతు. గుర్రపురౌతు గుర్రాన్ని గిలకబావి దగ్గర నిలిపాడు. రైతు నీళ్ళు తోడుతుండగా గిలకచప్పుడుకు గుర్రం బెదిరింది. ముందు పెట్టిన నీళ్ళను అది ముట్టుకోలేదు.

"బాబూ! నీవు అలా కిర్రు కిర్రున గిలక కదిలిస్తూ నీళ్ళు తోడుతుంటే గుర్రం బెదరుతున్నది. చప్పుడు కాకుండా తోడు" అన్నాడు గుర్రపురౌతు.

రైతుకు ఒళ్ళు మండింది. "అయ్యా! చప్పుడు కాకుండా ఈ బావిలో నీళ్ళు తోడటం సాధ్యం కాదు. నీ గుర్రానికి ఈ చప్పుడు అలవాటు చెయ్యి. ఆ తర్వాత దీన్ని తీసుకురా. దాహం తీరుస్తానన్నాడు రైతు హేళనగా.

ఇలాగే బయటి జగత్తు భగవద్ధ్యానానికి భంగం కలిగిస్తున్నదని కొందరు ఆ ప్రయత్నమే విరమించుకొంటారు. నిష్ఠ గలవాడు బహ్యాజగత్తును పట్టించుకోడు.

భగవంతుడు సృష్టించిన ఈ జగత్తు భగవద్భజనకు ఎన్నడూ అంతరాయం కలిగించదు. కాని, జీవుడు ఎటువంటి



జగత్తును తన మనస్సులో వసింపజేస్తాడో అది మాత్రమే అంతరాయం కలిగిస్తుంది. మనస్సులో నుంచి సంసార సూక్ష్మ స్వరూపాన్ని తరిమివేస్తే అప్పుడు శ్రీకృష్ణ భగవానుడు ప్రవేశిస్తాడు.

శ్రీమద్భాగవతం నవమస్కంధంలో శుక మహర్షి పరీక్షిత్తుకు మర్యాదా పురుషోత్తముడైన శ్రీరాముని చరితం చెప్పడంలో ఎంతో ఔచిత్యమున్నది.

మనస్సు చంద్రునివల్ల ఏర్పడ్డది. బుద్ధి సూర్యునివల్ల ఏర్పడ్డది. బుద్ధిలో పరమాత్ముడు ప్రవేశించినప్పుడే .అది పరిశుద్ధమవుతుంది. బుద్ధిలో కామవాసనావేశం ఉన్నా వానికి శ్రీకృష్ణ దర్శనం కాదు. బుద్ధిశుద్ధికి సూర్యవంశంలో అవతరించిన శ్రీరాముని చరిత్ర చెప్పడం అవసరం.

శ్రీరాముడు ప్రవేశించని చోట శ్రీ కృష్ణుడు అడుగు మోపడు. అంటే పరిశుద్ధమైన బుద్ధిగలవానికే శ్రీకృష్ణరాసలీలానందం.

హృదయం నిండా శ్రీకృష్ణుణ్ణి నింపుకొన్న ఒక గోపిక వంట చేస్తూ ఇలా అంటున్నది "కృష్ణా! నేను అన్నం వండేటప్పుడు మాత్రం నీవు మురళి మ్రోయించకు. నీ మురళీ ధ్వనికి పొయిలో పెట్టిన ఎండుకట్టెలు రసంతో నిండిపోతున్నాయి. పొయ్యి మండకపోతే వంట ఎలా చేయగలను? ఈలాంటి సమయంలో మాత్రం దయచేసి నీ మురళీ మ్రోయించకు??

అక్కడ గుర్రం చప్పుడుకు నీళ్ళు త్రాగలేకపోయింది.

ఇక్కడ గోపిక మురళీ ధ్వనికి వంట చేయలేకపోయింది.

అనిపిస్తోంది." అన్నాడు రవి.

"లేక ఎక్కడికి పోతుంది. నేను దారిలో ఎక్కడా కారాపలేదే. కారాపకుండా దిగడానికి వీల్లేదే. ఆమేమైనా దేవతా! దెయ్యమా? ఇంపాసిబుల్..."

"ఒరేయ్ కృష్ణా నువ్వన్నది నిజమే కావచ్చునురా!" వణికిపోతున్నాడు రవి.

"ఏడిశావ్ లే. నీ తెలివికి సంతోషించాం కాని, ఒరేయ్ రాజూ, ప్రసాద్, భాస్కర్, శివమూర్తీ అందరూ కారుదిగండిరా. ఇక్కడే ఎక్కడికో వెళ్ళివుంటుంది. మనం చూసి ఉండం అంతే"

అందరూ దిగేరు, చుట్టు ప్రక్కలంతా గాలించేరు. ఎక్కడా కనిపించలేదు. ఎదురుగా కాఫీ హోటల్లోకి దూరేరు అంతా. అందరూ టీ త్రాగి ఫ్లాస్కు నిండా పోయించుకున్నారు. వస్తూ వస్తూ హోటలు యజమానితో కృష్ణ—

"ఇట్నొక అమ్మాయి పసిపిల్లనెత్తుకొని రావడం మీరు చూశారాండీ" అన్నాడు.

"ఎవరండీ ఆవిడ"

"ఆవిడేనండీ పేరు కమలమ్మట. ఆమె భర్తపేరు వెంకటయ్యట. భర్త పోయాడుటలెండి"

"ఇదెప్పటిమాట మీరడుగుతున్నారండీ. వెంకటయ్యా భార్య కమలమ్మా, ఆమె బిడ్డ కూడా చనిపోయి ఆర్నెల్లు పైనే అయ్యిందే. మీరనేది బందిపోటు దొంగల చేత చంపబడ్డవారేనా?"

"చంపబడడమేమిటండీ... ఇవ్వాళ వాళ్ళ నలుగుర్నీ చావమోది పట్టుకొని బస్సెక్కించాంకదా! ఒకళ్ళిద్దరికి దెబ్బలు తగిలుంటాయి కాని ఎవరూ చావలేదే!"

కాదండీ మీరు వెంకటయ్య అతని భార్య కమలమ్మ అని అడుగుతున్నారు కదా! వాళ్ళంతా ఆర్నెల్ల క్రితం బందిపోటుదొంగల చేతిలో నిజంగా చచ్చిపోయారు. ఆ కమలమ్మ మాత్రం అప్పుడప్పుడూ ఆ దారిని వచ్చే వాళ్లకి కన్పిస్తుంది. బందిపోటుదొంగల్ని పట్టుకోమనీ, కొట్టమనీ, చంపమనీ కోరుతూంటుంది. ఆ తల్లి ఎవర్నీ బాధించదు. ఎవరితోనైనా ఇవే మాట్లాడి అడుగుతుంది కాని ఇంకో విషయం మాట్లాడదు. ఇవ్వాళ ఆ దొంగలు పట్టుబడ్డారు కనుక ఇంక ఆమె ఎవ్వరికీ కన్పించకపోవచ్చునులెండి"

"కన్పించడమేమిటయ్యా ఆమె మాతో మా కార్లో కూర్చొని ప్రయాణం చేసిందికదా" అన్నాడు రాజు.

"మీతో మీ కారులో వచ్చిందా?"

"అవును"

"కారులో మీ ప్రక్కన కూర్చుందా?"

"అవును చాలాసేపు రాజుగాడు ఆమె ప్రక్కనే కూర్చున్నాడు కూడాను. ఏం రా రాజూ" అన్నాడు రవి.

"అవునుకానీ ఆమె కాళ్ళూ అవీ నేను చూడలేదురా. కనీసం డోర్ మూస్తున్నప్పుడు కూడా చేయి తగిలించలేదు." అన్నాడు రాజు.

"అవునురా ఇంతయ్యిందా చేతిలో పిల్లాడు కొంచెం కూడా ఏడవలేదు. నేను మందేసావా? అనికూడా అడిగాను కదురా?"

"అవునురా అప్పుడామె ఏడ్చినట్లయిందన్నావు. నేను నవ్విందనుకొన్నాను"

"అయితే ఆమె దయ్యమన్నట్టా..." అన్నాడు రవి.

"అవునండీ అందుకే కారు ఊళ్ళోకి రాకమునుపే ఆమె వెళ్ళిపోయింది. ఆ చీకట్లోనే కలిసిపోయింది. మీకు ముందు వచ్చే బందిపోటు దొంగల గురించి హెచ్చరికచేసింది. అంతే, మరేం ఫరవాలేదు. దొంగలంతా దొరికిపోయారు. ఆమె మళ్ళీ ఇంకెవరికీ కనిపించదులెండి" అన్నాడు హోటలు యజమాని.

"ఆమె కోరిక నెరవేరింది. కమలమ్మ వచ్చి సాధించిందన్నమాట"

"పదండిరా. ఇవ్వాళ ఎంత రాత్రయినా మనం తిరుపతి చేరుకోవాలి" రవి అన్నాడు.

ఇస్మాయిల్ కదిలేదు.